కళలకు జీవం పోస్తున్న గడ్డం సమ్మయ్య

సన్మాన సభలో వక్తలు

గడ్డం సమ్మయ్యను సన్మానిస్తున్న పీఆర్టీయూ బృందం

దేవరుప్పుల, ఏప్రిల్ 7 : అంతరించిపోతున్న జానపద కళలకు జీవంపోస్తున్న చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం ఆనందకరమని పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని అప్పిరెడ్డిపల్లిలో ఆదివారం గడ్డం సమ్మయ్యను పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ పూర్వీకుల నుంచి వస్తున్న చిందుయక్షగానాన్ని నేటికీ అంతరించిపోకుండా తన ప్రదర్శనలతో ప్రజలను అలరిస్తున్న గడ్డం సమ్మయ్య ఈ ప్రాంతానికి చెందిన వారు కావడం మనకు గర్వకారణమన్నారు. భవిష్యత్‌లో సమ్మయ్య మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమలాకర్‌రావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహిపాల్‌రెడ్డి, ఎల్లారెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు అంబటి అంజయ్య, వాంకుడోత్ బీకోజీ, ఆయా మండలాల బాధ్యులు కిరణ్‌కుమార్, బీమా, బాలనర్సయ్య, మెతుకు రాజు, గోపీకిషన్, మల్లేశం పాల్గొన్నారు.

చాగల్లులో ఎన్నుకున్న నూతన కార్యవర్గం

ఆలయాల అభివృద్ధి కమిటీ ఎన్నిక

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 7 : మండలంలోని చాగల్లులో స్థానిక ఆలయాలను అభివృద్ధి చేసేందుకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో గ్రామస్తులతో కార్యవర్గాన్ని ఎంపిక చేశారు.

కమిటీ గౌరవాధ్యక్షుడిగా సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు పోగుల సారంగపాణి, అధ్యక్షుడిగా భూర్ల రమేశ్, ఉపాధ్యక్షులుగా సొదరపల్లి సంపత్ రాజు, అన్నెపు అనిల్, చేపూరి ప్రభాకర్, పొన్న రాజేశ్, ప్రధాన కార్యదర్శులుగా బాలగాని అనిల్, పోగుల కార్తీక్, ఏదునూరి సాంబరాజు, వైట్ల మురళి, ఏదునూరి శ్రీకాంత్, రామంచ రాజు, కోశాధికారిగా బూర్ల అనిల్, ప్రచార కార్యదర్శులుగా చేపూరి రాజశేఖర్, మడికంటి హరీశ్, పసునూరి సందీప్‌కుమార్, సలహా దారులుగా సత్తు రవి, యాట వెంకటయ్య, సొదరపల్లి యాదగిరి, భూర్ల మల్లికార్జున్, జాబు ధర్మయ్య, కార్యవర్గ సభ్యులుగా శాగ సాంబరాజు, సేవెల్లి సంతోష్, రంగు రాజు, ఏదునూరి ప్రవీణ్, అనిల్, ఏదునూరి రాజేశ్‌ను ఎన్నుకున్నారు.

ప్రశాంతంగా ప్రవేశ పరీక్ష

- జిల్లాలోని మోడల్ స్కూల్స్‌లో ఎంట్రెన్స్ టెస్ట్
- 6 నుంచి 10వ తరగతుల్లో అడ్మిషన్లకు నిర్వహణ

స్టేషన్‌ఘన్‌పూర్‌లోని మోడల్ స్కూల్

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 7 : జిల్లాలోని మోడల్ స్కూల్స్‌లో వచ్చే విద్యా సంవత్సరానికి 6, 7, 8, 9, 10వ తరగతుల్లో అడ్మిషన్లకుగాను ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఉదయం, మధ్యాహ్నం రెండు విడుతలుగా నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా విద్యాశాఖ అధికారి కే రాము తెలిపారు. 6వ తరగతిలో ప్రవేశాలకు 871 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా వీరిలో 699 పరీక్షకు హాజరైనట్లు పేర్కొన్నారు. 7, 8, 9, 10వ తరగతుల్లో ప్రవేశాలకు 382మంది దరఖాస్తు చేసుకోగా, వీరిలో 298మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు డీఈవో రాము తెలిపారు. స్టేషన్ ఘన్‌పూర్, వెల్ది (రఘునాథపల్లి)మోడల్ స్కూల్స్‌లో పరీక్ష కేంద్రాలను డీఈవో రాము తనిఖీ చేశారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్‌ఘన్‌పూర్ : స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఆదివారం నిర్వహించిన మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పరీక్షకు 256మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా వీరిలో 194మంది హాజరయ్యారు. 62మంది గైర్హాజరు అయ్యారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పు శ్రీకాంత్ తెలిపారు. 6వ తరగతిలో ప్రవేశానికి ఉదయం 10నుంచి 12గంటల వరకు జరిగిన పరీక్షకు 141 మందికిగాను 108మంది హాజరయ్యారు. 7నుంచి 10 తరగతిలో ప్రవేశాలకు మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 115 మంది విద్యార్థులకుగాను 86మంది హాజరైనట్లు ఆయన వివరించారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరానికిగాను 6వ తరగతిలో అడ్మిషన్లకు ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ముగిసిందని ప్రిన్సిపాల్ కర్ల కృష్ణవేణి తెలిపారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలలో 100సీట్లకుగాను 121 మంది పరీక్షకు దరఖాస్తులు చేశారని తెలిపారు. వీరిలో 116మంది పరీక్ష రాశారని, ఐదుగురు గైర్హాజరు అయ్యారని ఆమె వివరించారు.

హర్షిత్‌కుమార్‌కు నవోదయలో సీటు

హర్షిత్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 7 : మండల కేంద్రంలోని సెయింట్ మేరీస్ పాఠశాలకు చెందిన విద్యార్థి హర్షిత్‌కుమార్‌కు జవహర్ నవోదయ పాఠశాలలో సీటు లభించినట్లు పాఠశాల కరెస్పాండెంట్ ఫ్రో మి జోసఫ్ తెలిపారు. 5వ తరగతి చదువుతున్న హర్షిత్‌కుమార్ జనవరిలో నిర్వహించిన జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించి 6వ తరగతిలో సీటు సాధించాడు.

9న మండల స్థాయి కబడ్డీ పోటీలు

రఘునాథపల్లి, ఏప్రిల్ 7: మండలంలోని మండెలగూడెంలో ఈ నెల 9న మండల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు క్రీడల నిర్వాహకులు మారపాక రాజశేఖర్, డ్యాగల రాజశేఖర్ తెలిపారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. తెలుగువారి నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండెలగూడెంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అనుమతితో పోటీలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఒక్కో గ్రామం నుంచి రెండు టీంలు మాత్రమే క్రీడల్లో పాల్గొనే అవకాశం ఉందన్నారు. క్రీడాకారులు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. క్రీడాకారులకు ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తామని, ఈ అవకాశాన్ని మండలంలోని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు 9505474397, 9154848364 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి

జనగామ ఎంపీపీ కళింగరాజు

పసరమడ్లలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ కళింగరాజు

జనగామ రూరల్, ఏప్రిల్ 7: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల కోసం వసతులు కల్పించాలని ఎంపీపీ మేకల కళింగరాజు సంబంధిత అధికారులను కోరారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలన్నారు. ఆదివారం మండలంలోని పసరమడ్ల, శామీర్‌పేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కళింగరాజు రైతులకు వసతులు, ధాన్యం లిఫ్టింగ్‌పై సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దని కోరారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివరాత్రి స్వప్నారాజు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మైసా గౌడ్, నాయకులు తాండ్ర సాల్మన్, కొలనుపాక శివరాజ్, బోదాసు ఉప్పలయ్య, నాగభూషణం, కనుకయ్య, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి

మృతురాలి కుటుంబానికి చెక్కు అందిస్తున్న పింగిలి శ్రీపాల్‌రెడ్డి, బీరెల్లి కమలాకర్‌రావు

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 7 : కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో (కేజీబీవీ)లో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలని పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓంసాయి వేడుకల మందిరంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కేజీబీవీ జీవ శాస్త్రం ఉపాధ్యాయురాలు అరుణ జ్యోతి సంస్మరణ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ భద్రత లేనికారణంగా కేజీబీవీ ఉద్యోగుల జీవితాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ఉద్యోగ భద్రత కల్పించేలా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం తరిగొప్పుల, నర్మెట మండల శాఖల సహకారంతో సమకూర్చిన రూ.2లక్షలను చెక్కు రూపంలో మృతురాలి కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోల్ల మహిపాల్‌రెడ్డి, నూకల ఎల్లారెడ్డి, మండల బాధ్యులు అనిల్‌కుమార్‌రెడ్డి, రాజిరెడ్డి, ప్రవీణ్, అంజయ్య, బికోజీ, సంతోష్‌కుమార్, ఉపేందర్, నరేందర్, సత్తయ్య, శ్రీధర్, సంతోష్, రాజు, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను తిప్పికొట్టాలి

మాలమహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్‌నర్సయ్య

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బాల్‌నర్సయ్య

బచ్చన్నపేట, ఏప్రిల్ 7 : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజ్యాంగపరంగా రిజర్వేషన్లతో పాటు లౌకికవాద పరిరక్షణకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే కొన్ని రాజకీయ శక్తులు ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నాయని మాలమహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యాల బాల్‌నర్సయ్య అన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు అందరూ ఐక్యంగా నిలువాలని కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాలమహానాడు ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. బాల్‌నర్సయ్య మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రపంచంలోని అన్ని దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి మన దేశానికి మరింత ఉపయోగంగా రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. కుల మత బేదాలు లేకుండా అన్ని వర్గాలు అభివృద్ధి చెందేలా ప్రణాళికలు రూపొందించారని వివరించారు. కానీ కొన్ని రాజకీయ శక్తులు రాజ్యాంగాన్నే మార్చే కుట్రలు చేస్తున్నందున దీనిని తిప్పికొట్టేలా మేధావులు, అన్నివర్గాల ప్రజలు ఉద్యమించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తమ్మడి మహేందర్, చిలుముల విజయ్‌భాస్కర్, నర్సింగ్, శివకుమార్, బల్లెపు యాదగిరి, చిలుముల రమేశ్, తమ్మడి సంపత్, సనాది క్రాంతి, మల్యాల రమేశ్ పాల్గొన్నారు.

శతాధిక వృద్ధుడి మృతి

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 7 : మండలంలోని చాగల్లుకు చెందిన మారోజు సత్యనారాయణ (105) శనివారం రాత్రి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఆదివారం ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు పోగుల సారంగపాణి, చేపూరి కుమార్, చేపూరి ప్రభాకర్, ఐలపాక శ్రీనివాస్, చేపూరి రాజశేఖర్, చేపూరి రాజు, పొన్న రాజేశ్, బాస్కుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న పోగుల సారంగపాణి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-323227

WANTED

jobs Apply Now!

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311821

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

33 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

జఫర్‌గడ్, ఏప్రిల్ 7 : మండలంలోని ఉప్పుగల్లు నుంచి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని సీజ్ చేసినట్లు ఎస్సై శీలం రవియాదవ్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఆదివారం ఉప్పుగల్లులో ఎన్నికల సిబ్బందితో కలిసి పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా బొలేరో వాహనంలో ఇద్దరు వ్యక్తులు 33 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తూ పోలీసులకు చిక్కారు. వీరిని అదుపులోకి తీసుకుని రేషన్ బియ్యాన్ని, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేశామని ఎస్సై రవియాదవ్ తెలిపారు.

వానకొండయ్యను దర్శించుకున్న మాజీ జడ్పీ చైర్‌పర్సన్

పూజలు చేస్తున్న ధన్వంతి దంపతులు

దేవరుప్పుల, ఏప్రిల్ 7: వాన కొండయ్య లక్ష్మీనరసింహస్వామిని వరంగల్ ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ లకావత్ ధన్వంతి, లక్ష్మీనారాయణ దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. మండలంలోని మాధాపురానికి చెందిన వీరు ఏటా స్వామివారి జాతరకు హాజరై మొక్కులు చెల్లిస్తారు. ఈ సందర్భంగా ధన్వంతి మాట్లాడుతూ వానకొండయ్య గుట్టను పరిరక్షించాలని, గుట్టపై మైనింగ్‌కు అనుమతులు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ముస్లింల సంక్షేమానికి సర్కారు కృషి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి


ఇఫ్తార్ విందులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

పాలకుర్తి., ఏప్రిల్ 7: ముస్లింల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝన్సీరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యశస్వినీరెడ్డి మాట్లాడుతూ సర్వమతాలకు నిలయం భారత దేశమన్నారు. అన్ని మతాలను గౌరవించడమే అందరి ధ్యేయమని పేర్కొన్నారు. మతాలు, ప్రాంతాలు వేరైనా అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండడమే మన భారతదేశ సంస్కృతి అన్నారు. అందరూ ఐక్యంగా నిలిచి అభివృద్ధిలో ముందుకు నడవాలని ఆమె కోరారు. నియోజకవర్గంలోని ముస్లింల సంక్షేమానికి తనవంతు సహకారం అందిస్తానని యశస్వినీరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, నాయకులు ఎండీ సలీమ్, ఎండీ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ పండుగ సారాంశం గొప్పది

బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, దాస్యం వినయ్‌భాస్కర్

హనుమకొండ, ఏప్రిల్ 7: పవిత్ర రంజాన్ పండుగ సారాంశం చాలా గొప్పదని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆదివారం సాయంత్రం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఖుద్దూస్ అధ్యక్షతన ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రజలందరూ సోదర భావంతో మెలగాలన్నారు. మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే శక్తులతో జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. ఏటా రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ ఏర్పాటు చేస్తున్నట్లు దాస్యం పేర్కొన్నారు. ఈ పవిత్ర మాసంలో ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్లు సుందర్ రాజ్ యాదవ్, మర్రి యాదవరెడ్డి, సైలానీబాబా, మహ్మద్ అష్టల్, అబ్దుల్ మజీద్, మహ్మద్ నిసార్, మగ్దుమ్, మాజీ డిప్యూటీ మేయర్ సిరాజుద్దీన్, బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు నయూముద్దిన్, నాయకులు ఖలీల్, ఇస్మాయిల్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్ జోరిక రమేశ్ పాల్గొన్నారు.

ఆర్ట్స్‌కాలేజీలో ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

హనుమకొండ, ఏప్రిల్ 7 : సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 2000-03లో బీఎస్సీ(ఎంపీసీ) చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 21 ఏళ్ల తర్వాత విద్యార్థులు కలుసుకొని నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. నాడు పాఠాలు బోధించిన లెక్చరర్లను కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అతిథులకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి, గౌరవ అతిథులుగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ సుంకరి జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ పీ రమేశ్, లెక్చరర్లు భాస్కర్‌రావు, సుమతి, ఉమామహేశ్వరి, సవిత, జోష్ణ, రవీందర్ పాల్గొన్నారు.

స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

సోమేశ్వరస్వామి మాస కల్యాణం

పాలకుర్తి, ఏప్రిల్ 7: మండల కేంద్రంలోని స్వయంభూ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం స్వామివారి మాస కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. మాస శివరాత్రి సందర్భంగా చండిక అమ్మవారి ఆలయంలో చండికాసమేత సోమేశ్వరస్వామి వారికి వేడుకలు కొనసాగించారు. మేళతాళాలు, అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య వైభవంగా కల్యాణం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దేవగిరి అనిల్‌కుమార్, సునిల్ పాల్గొన్నారు.

అమ్మబావి ఉప్పలమ్మకు లక్ష పుష్పార్చన

అలంకరణలో అమ్మవారు

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 7 : జిల్లా కేంద్రంలోని అమ్మబావి ఉప్పలమ్మ తల్లికి ఆదివారం లక్ష పుష్పార్చన నిర్వహించారు. ఆలయ పూజారి పవన్‌శర్మ నేతృత్వంలో ప్రత్యేక పూజలు, అర్చనలు కొనసాగించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కిరణ్ అనే భక్తుడు వెండి కిరీటం బహూకరించినట్లు ఆలయ పూజారి తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్తా, ఓరుగంటి శ్రీనివాస్, ఆంజనేయులు, చెంచారపు బుచ్చిరెడ్డి, వీరారెడ్డి, ఆరుట్ల శోభ, ధర్మపురి శ్రీనివాస్, వంశీ, రాజేందర్‌రెడ్డి, మధు, పూజారులు అవ్వారు ప్రసాద్‌శర్మ, రాఘవశర్మ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం చేస్తున్న కోడూరి శివకుమార్‌గౌడ్

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

బచ్చన్నపేట, ఏప్రిల్ 7 : మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన సిద్ధమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో మృతురాలి కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకుడు, సామాజిక సేవా కార్యకర్త కోడూరి శివకుమార్‌గౌడ్ పరామర్శించారు. మృతురాలి అంత్యక్రియలకు తనవంతుగా రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. శివకుమార్‌గౌడ్ మాట్లాడుతూ పేదలకు తనవంతు సాయం అందించడమే లక్ష్యమన్నారు. జీవితంలో ఎంత ఎదిగామన్నది ముఖ్యం కాదని, ఎంతమందికి సాయం చేశామన్నదే ప్రధానమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కుందారపు యాదగిరి, ఏనుగుల రమేశ్ పాల్గొన్నారు.

ఉగాది పురస్కారాలు అందజేత

కవిని సన్మానిస్తున్న భట్రాజు సంఘం నాయకులు

హనుమకొండ, ఏప్రిల్ 7 : భట్రాజు ఒకప్పుడు కవిపుంగవులు, ఉపాధ్యాయులు, విద్యాదాతలుగా వెలుగొందారని తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం అధ్యక్షుడు దేవరాజు విష్ణువర్ధన్ రాజు తెలిపారు. ఆదివారం హనుమకొండ హంటర్‌రోడ్డులోని మాస్టర్జీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు. శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది సందర్భంగా వివిధ రంగాల్లో నైపుణ్యం చూపిన వారికి పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రాజు మాట్లాడుతూ వివిధ రంగాల్లో నైపుణ్యం చూపిన వారికి ఉగాది పురస్కారం అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో భట్రాజుకుల బాంధవులు, కవులు, కళాకారులు పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో ముగ్గురి ఆత్మహత్య

మృతుల్లో యువకుడు, మహిళ, విద్యార్థిని

ఉమేశ్ (ఫైల్)

సోని మృతదేహం

రఘునాథపల్లి, ఏప్రిల్ 7: వేర్వేరు కారణాలతో ముగ్గురు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రఘునాథపల్లి మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఫతేషాపూర్‌కు చెందిన బండ వీరయ్య-వీరమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. చిన్న కుమారుడు ఉమేశ్(32) కు ఏడాది క్రితం జనగామకు చెందిన చైతన్యతో వివాహం జరిగింది. ఉమేశ్ వ్యవసాయ పనులతోపాటు జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ వైద్యురాలి వద్ద డ్రైవర్‌గా విధులు నిర్వర్తించేవాడు. ఈ క్రమంలో కొంతకాలంగా ఉమేశ్, చైతన్య మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. దీంతో చైతన్య పుట్టింటికి వెళ్లిపోయింది. ఈ నేపథ్యంలో తన భార్యను తీసుకొస్తానని ఇంట్లో చెప్పిన ఉమేశ్ శనివారం జనగామకు వెళ్లి అక్కడ అత్తింటి వారితో గొడవపడ్డాడు. అనంతరం ఇంటికి రాలేదు. ఆదివారం ఉదయం వీరయ్య వ్యవసాయ బావి వద్దకు వెళ్లగా కుమారుడు ఉమేశ్ పురుగుల మందు తాగి శవమై కనిపించాడు. దీంతో వీరయ్య పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలాన్ని వారు పరిశీలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దూదిమెట్ల నరేశ్ తెలిపారు.

రైలు కిందపడి విద్యార్థిని..

పరీక్షల్లో ఫెయిల్ అయ్యాననే మనస్తాపంతో ఓ విద్యార